


దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 198 శనివారం 26-07-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..



## ఉద్యోగాల కల్పనకు కేంద్రం ప్రోత్సాహకాలు

**పీఎంవీబీఆర్‌వై ఆవిష్కారం.. ఆగస్టు 1 నుంచి అమల్లోకి**

**న్యూఢిల్లీ, జూలై 25:** కొత్తగా ఉద్యోగాల కల్పనను ప్రోత్సహించేందుకు కేంద్రం నూతన పథకాన్ని ఆవిష్కరించింది. పీఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన (పీఎంవీబీఆర్‌వై) పేరుతో ఉద్యోగ అనుసంధాన ప్రోత్సాహక పథకాన్ని ప్రారంభించినట్టు శుక్రవారం కార్మిక శాఖ తెలిపింది. ఈ పథకం ఆగస్టు ఒకటో తేదీ నుంచి అమల్లోకి రానుందని, వచ్చే రెండేళ్లలో 3.5 కోట్లకు ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంతో ఈ పథకానికి రూ.99,446 కోట్లు కేటాయించినట్టు తెలిపింది. ఇందులో 1.92 కోట్ల మంది మొదటిసారిగా ఉద్యోగం పొందిన వారు ఉండాలని ఆశయంగా పెట్టుకొంది. 2025 ఆగస్టు ఒకటో తేదీ నుంచి 2027 జూలై 31లోగా ఈ ఉద్యోగాలను కల్పించాల్సి ఉంటుంది. కొత్తగా ఉద్యోగాలు పొందినవారితోపాటు ఉద్యోగాలు కల్పించిన యజమానులకూ ప్రోత్సాహకాలు అందించనుండడం ఈ పథకం ప్రత్యేకత. వస్తువుల తయారీ రంగానికి అధిక ప్రాధాన్యం ఇవ్వనుంది. ఈ పథకం పార్ట్-ఏలో తొలిసారిగా ఉద్యోగాలు పొందిన వారికి, పార్ట్-బిలో యజమానులకు అందించే ప్రోత్సాహకాలను ప్రస్తావించారు. తొలిసారిగా ఉద్యోగాలు పొందిన వారు ఈపీఎఫ్‌వోలో పేరు నమోదు చేసుకొని ఉంటే వారికి ఒక నెల ఈపీఎఫ్ వేతనాన్ని ప్రోత్సాహకంగా ఇస్తారు. ఇది గరిష్ఠంగా రూ.15,000 వరకు ఉంటుంది. రూ.లక్ష వరకు వేతనం పొందే వారూ ఈ ప్రోత్సాహకం పొందేందుకు అర్హులే. ఆరు నెలల సర్వీసు పూర్తయిన తర్వాత తొలి విడత ప్రోత్సాహకం లభిస్తుంది. 12 నెలలు ఉద్యోగం చేసి, యాజమాని నిర్వహించే 'ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమా'న్ని పూర్తి చేసిన తర్వాత రెండో విడత ప్రోత్సాహకం చెల్లిస్తారు. దీన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలోగానీ, సేవింగ్స్ పత్రాల రూపంలోగానీ కొంతకాలంపాటు డిపాజిట్ చేయాలి. కొత్తగా సృష్టించే ఉద్యోగాలకే ఈ ప్రోత్సాహకం లభిస్తుంది. పార్ట్-బి ప్రకారం అదనంగా కల్పించే ప్రతి ఉద్యోగానికి ప్రోత్సాహకం కింద యజమానికి ప్రతినెలా రూ.3,000 చొప్పున రెండేళ్లు ఇస్తారు. తయారీ రంగ యజమానులకైతే మూడు, నాలుగేళ్లపాటు కూడా ఈ ప్రయోజనం కల్పిస్తారు.

### జస్టిస్ వర్మ అభిశంసన

# లోక్‌సభలోనే!

## నోటీసును రాజ్యసభ అనుమతించలేదట!

**అధికార వర్గాల పేరుతో ప్రభుత్వం వెల్లడి**

**లోక్‌సభ సభ్యులతోనే విచారణ కమిటీ**

**అభిశంసన అన్ని పార్టీల నిర్ణయం: రిజిజు**

**ధన్‌ఖడ్‌కు వీడ్కోలు విందు యోచనలో విపక్షం.. ఆయన హాజరు అనుమానమే**

**ఆగస్టులోగా కొత్త ఉప రాష్ట్రపతి: ఈసీ**



**న్యూఢిల్లీ, జూలై 25:** జస్టిస్ యశ్వంత్ వర్మను హైకోర్టు జడ్జి పదవి నుంచి తప్పించేందుకు ఉద్దేశించిన అభిశంసన తీర్మానాన్ని లోక్‌సభలోనే చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ తీర్మానం కోసం లోక్‌సభలో బీజేపీ, రాజ్యసభలో కాంగ్రెస్ నోటీసు ఇచ్చాయి. కాంగ్రెస్ ఇచ్చిన నోటీసును అనుసరించి అభిశంసన తీర్మానాన్ని చేపట్టాలని నిర్ణయం తీసుకొని అధికార పార్టీ ఆగ్రహానికి గురైన రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ అదేరోజు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆయన పదవి నుంచి తప్పుకోవడంతో కొత్త ఉప రాష్ట్రపతి వచ్చేవరకు రాజ్యసభ నిర్వహణ బాధ్యత రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ చేతుల్లోకి వెళ్లిపోయింది. ఈ నేపథ్యంలో ఆయన కార్యాలయం కాంగ్రెస్ ఇచ్చిన నోటీసును రాజ్యసభ అనుమతించలేదని రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ చేతుల్లోకి వెళ్లిపోయింది. ఈ నేపథ్యంలో ఆయన కార్యాలయం కాంగ్రెస్ ఇచ్చిన నోటీసును రాజ్యసభ అనుమతించలేదని చెబుతోంది. దాంతో బీజేపీ కోరుకున్నట్లు లోక్‌సభలో బీజేపీ ఆధ్వర్యంలో జస్టిస్ వర్మ అభిశంసన కార్యక్రమాన్ని చేపట్టే అవకాశం లభించింది. 21వ తేదీన లోక్‌సభ, రాజ్యసభ రెండూ ఒకేసారి అభిశంసన తీర్మానం నోటీసులను అందుకున్న నేపథ్యంలో చట్టం ప్రకారం ఇరు సభల సభ్యులతో కలిపి విచారణ కమిటీ వేయాల్సి ఉంటుందని జగదీప్ ధన్‌ఖడ్ అదేరోజు ప్రకటించారు. అయితే, ఇప్పుడు రాజ్యసభలో నోటీసే లేనందున రెండు సభల్లో కలిపి విచారణ కమిటీ వేయడం ఉండదని భావిస్తున్నారు. ఇప్పుడు లోక్‌సభలో చేపట్టాలని నిర్ణయించడంతో అన్నీ లోక్‌సభ ద్వారా జరగనున్నాయి. రాజ్యసభలో అభిశంసన తీర్మానాన్ని చేపట్టాలన్న ఉద్దేశాన్ని జగదీప్ ధన్‌ఖడ్ వ్యక్తపరచి ఉంటే రాజ్యసభలో బీజేపీ ఎంపీలే చొరవ తీసుకొని సంతకాలు పెట్టించే వారని, ఈ అవకాశాన్ని కాంగ్రెస్ చేతుల్లో పెట్టడంపైనే తమ అభ్యంతరమని బీజేపీ వర్గాలు తెలిపాయి. జస్టిస్ వర్మను ఇంటికి పంపాలన్నది అన్ని పార్టీలు తీసుకున్న నిర్ణయమని, లోక్‌సభ నోటీసును బీజేపీ చేపట్టినప్పటికీ అన్ని పార్టీల వారు సంతకాలు చేశారని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు.

### పొన్నం లేదా మహేశ్‌గౌడ్‌ను

# సీఎం చేయాలి!

**బీసీలపై రేవంత్‌కున్న ప్రేమను చాటుకోవాలి**

**దత్తాత్రేయను ఉపరాష్ట్రపతి చేయాలన్న ముఖ్యమంత్రి డిమాండ్ సంతోషకరం**

**రేవంత్ తన విమర్శలతో మోదీనే కాదు బీసీలనూ అవమానించారు**

**బండి, ఈటల వివాదం సమసిపోతుంది**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ముందు మీ నాయకుడిది ఏ కులమో చెప్పు!**



**హైదరాబాద్, జూలై 25:** బీజేపీ సీనియర్ నేత, హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేయడం సంతోషకరమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అన్నారు. అదేసమయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ లేదా టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను ముఖ్యమంత్రిని చేసి.. బీసీల పట్ల తనకున్న ప్రేమను రేవంత్ చాటుకోవాలని సూచించారు. రేవంత్‌రెడ్డికి 'ఆస్కార్' కాదు.. 'భాస్కర్ ' అవార్డు ఇవ్వాలని వ్యంగ్యంగా అన్నారు. ప్రధాని మోదీ కన్వర్టెడ్ బీసీ అంటూ ప్రచారం చేస్తున్నందుకు ఆయనకు గోబెల్స్ బహుమతి ఇవ్వాలని పేర్కొన్నారు. దీనిపై తాము సోనియాకు లేఖ రాస్తామని తెలిపారు. రేవంత్ తన విమర్శల ద్వారా మోదీనే కాదని, బీసీలందరినీ అవమానించారని ధ్వజమెత్తారు. బీజేపీని బీసీలకు దూరం చేసేందుకు కుట్ర జరుగుతోందని రాంచందర్‌రావు అన్నారు. తాను కూడా బీసీ (బ్రాహ్మణ కమ్యూనిటీ)నే అని చమత్కరించారు. బ్రాహ్మణుడినని చెప్పుకొన్న రాహుల్‌కు గాయత్రీ మంత్రం వచ్చా? సంధ్యావందనం చేస్తారా? అని రేవంత్‌ను ప్రశ్నించారు. కులగణన చేసిన కాంగ్రెస్ సర్కారు.. అన్ని కులాల వివరాలను ఎందుకు వెల్లడించడం లేదని నిలదీశారు. శుక్రవారమిక్కడి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాంచందర్‌రావు మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మధ్య తలెత్తిన వివాదం సమసిపోతుందని చెప్పారు. అన్ని పార్టీల్లోనూ ఇలాంటివి సహజమన్న ఆయన.. తమ పార్టీలో ఇలాంటివి బహిరంగంగా జరిగి ఉండాల్సింది కాదని అభిప్రాయపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీబీఐకి అప్పగించాలని రాంచందర్‌రావు సీఎం రేవంత్‌ను డిమాండ్ చేశారు.

### బీసీ బిల్లును పార్లమెంట్‌లో

## ఆమోదించాలి!

**కేంద్ర మంత్రి జోషికి ఆర్ కృష్ణయ్య వినతి**



**రాంనగర్, జూలై 25:** ప్రస్తుత పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనే బీసీ బిల్లును ఆమోదించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఢిల్లీలో ఆయన కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి వినతి పత్రం అందజేశారు. బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, జనాభా ప్రాతిపదికన బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరారు. విద్య, ఉద్యోగాలలో బీసీలకు అవకాశాలు కల్పించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు జరిగేలా చూడాలని కేంద్ర మంత్రిని కోరినట్లు ఆర్ కృష్ణయ్య తెలిపారు.

### రాజ్యసభ సభ్యునిగా

## కమల్‌హాసన్ ప్రమాణం

**చెన్నై, జూలై25**

తమిళనాడు నుంచి రాజ్యసభకు ఎంపికైన 'మక్కల్ నీదిమయ్యం' అధినేత, ప్రముఖ సినీ నటుడు కమల్ హాసన్ సహా ఆరుగురు శుక్రవారం పార్లమెంట్‌లో ప్రమాణస్వీకారం చేశారు. డీఎంకేకు చెందిన రాజ్యసభ సభ్యులు పి.విల్సన్, షణ్ముగం, అబ్దుల్లా, అన్నాడీఎంకేకు చెందిన చంద్రశేఖరన్, ఎండీఎంకే నేత వైగో, పీఎంకే సభ్యుడు అన్బుమణి పదవీకాలం గురువారంతో ముగిసింది. వీరి స్థానంలో తమిళనాడు నుంచి డీఎంకే మద్దతుతో ఎంపికైన కమల్‌హాసన్, ఆ పార్టీకి చెందిన సీనియర్ న్యాయవాది విల్సన్, కవయిత్రి సల్మా, ఎస్ఆర్ శివలింగం, అన్నాడీఎంకే తరఫున ఎంపికైన ఇన్బదురై, ధనపాల్ శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. వీరంతా తమిళంలోనే ప్రమాణం చేశారు. 2018లో కమల్ 'మక్కల్ నీదిమయ్యం' పార్టీ స్థాపించారు. 2021లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆపార్టీ ఘోరపరాజయం పాలైంది. అయితే 2024లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో కమల్ పార్టీ డీఎంకే కూటమికి మద్దతు పలికింది. ఆ ఎన్నికల్లో ఎలాంటి స్థానం కేటాయించని డీఎంకే అధినేత స్టాలిన్.. భవిష్యత్తులో కమల్‌ను రాజ్యసభకు పంపుతామని హామీనిచ్చారు. ఆ మేరకు ఇప్పుడు కమల్ డీఎంకే మద్దతుతో ఏకగ్రీవంగా ఎన్నికై రాజ్యసభలోకి అడుగు పెట్టారు.

### మేం అధికారంలో ఉన్నప్పుడే కులగణన

# చేయాల్సింది



**అవకాశాల్లో న్యాయమైన వాటా ఇవ్వాల్సింది**

**రెట్టింపు వేగంతో పనిచేసి ఆ తప్పు దిద్దుకుంటా**

**తెలంగాణ కులగణన.. దేశ రాజకీయాల్లో కుదుపు**

**విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో దీంతో పెను మార్పు**

**రిజర్వేషన్లలో 50 శాతం అడ్డుగోడను కూల్చేశారు**

**ప్రైవేట్ విద్యలోనూ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు కోటా**

**మోదీదంతా ప్రదర్శనే.. ఆయనలో సరుకేమీ లేదు**

**కాంగ్రెస్ భాగీదారీ న్యాయ సమ్మేళనంలో రాహుల్**

**న్యూఢిల్లీ, జూలై 25:** తెలంగాణ కుల గణన దేశ రాజకీయాలను కుదిపేసేంత కీలకమైనదని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రకటించారు. ఇప్పుడు దేశమంతా తెలంగాణ నమూనా గురించే చర్చిస్తోందన్నారు. కుల గణన తర్వాత రాష్ట్రంలో విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో పెనుమార్పులు వస్తాయని అభిప్రాయపడ్డారు. శుక్రవారం ఆయన ఢిల్లీలో కాంగ్రెస్ ఓబీసీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన భాగీదారీ న్యాయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగంలో రాహుల్‌గాంధీ తాను ఓబీసీ వర్గాలను అర్థం చేసుకోవడం ఆలస్యమైందని అంగీకరించారు. తప్పు చేశానని, 15 ఏళ్ల క్రితమే అధికారంలో ఉండగా కులగణన చేసి ఉండాల్సిందని పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. 2004 నుంచి 21 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నానని, వెనక్కి తిరిగి చూసుకుంటే తాను, కాంగ్రెస్ పార్టీ ఒక తప్పు చేశామని చెప్పారు. ఓబీసీ వర్గాన్ని రక్షించే విషయంలో వెనుకబడ్డానని అంగీకరించారు. ఓబీసీల సమస్యలను లోతుగా అవగాహన చేసుకోలేక పోయానన్నారు. 15 ఏళ్లకు ముందు దళితులు, ఆదివాసీల సమస్యలను అర్థం చేసుకోగలిగానని, వారి మీదే పూర్తిగా దృష్టి కేంద్రీకరించానని చెప్పారు. అది కాంగ్రెస్ తప్పు కాదని, మార్గదర్శక పాత్రలో ఉన్న తనదే కచ్చితంగా తప్పు అవుతుందని చెప్పారు. ఆ సమయంలోనే కులగణన చేయించి ఉంటే ఫలితం వేరేగా ఉండేదని అన్నారు. ఇప్పుడు తాను చేయాలని చూస్తున్నది 15 ఏళ్ల క్రితమే సాకారమయ్యేదని చెప్పారు. అప్పుడు చేయలేక పోయినందుకు ఇప్పుడు రెట్టింపు వేగంతో చేయబోతున్నానని ప్రకటించారు. తెలంగాణ కులగణన గురించి ప్రస్తావిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం చేతుల్లో ఉన్న డేటాకు దేశంలో ఎక్కడాఎదురు లేదని చెప్పారు. ఈ డేటాతో రాష్ట్రంలో కార్పొరేట్ సంస్థల్లో ఎంత మంది ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు ఉన్నారో నిమిషంలో తెలుస్తుందన్నారు. కార్పొరేట్ సంస్థల యజమానుల్లో ఎంతమంది ఓబీసీలు, దళితులు ఉన్నారో కూడా కులగణన డేటా చెప్పగలదని ప్రకటించారు. ఈ వర్గాల్లో లక్షలు, కోట్ల రూపాయల ప్యాకేజీలు ఎంత మందికి లభిస్తున్నాయని అడిగితే జీరో అనే సమాధానమే వస్తుందని చెప్పారు. దేశంలో దళితులు, ఆదివాసీలు, ఓబీసీలు నేటికీ కూలీలుగానే జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

### సీఎం రమేశ్‌కు 1600 కోట్ల

## కాంట్రాక్టు..!

**రాష్ట్రాన్ని దోచుకుంటున్న రేవంత్‌రెడ్డిని**

**మోదీ ప్రభుత్వం కాపాడుతోంది: కేటీఆర్**




**హైదరాబాద్, జూలై 25:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకం విషయంలో రేవంత్‌రెడ్డికి మద్దతిచ్చి.. కమీషన్లు ఇప్పించిన బీజేపీ ఎంపీ సీఎం రమేశ్‌కు క్విడ్‌ప్రోకో కింద రాష్ట్ర ముఖ్యమంత్రి వందల కోట్ల కాంట్రాక్టు కట్టబెడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ (టీఆర్‌వీఎస్‌పీ)ను బీఆర్ఎస్ విద్యార్థి విభాగంలో విలీనం చేసిన సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మాట్లాడారు. బీజేపీ ఎంపీకి రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోర్త్‌సిటీలో రూ.1600 కోట్ల విలువైన రోడ్డు కాంట్రాక్టులిస్తుంటే.. రాహుల్‌గాంధీ కళ్లు మూసుకున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకుంటున్న రేవంత్‌రెడ్డిని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కాపాడుతోందని ఆరోపించారు. రేవంత్ సర్కార్ అక్రమాలు, అవినీతిని నిరూపించే సాక్ష్యాలను కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చినా ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీల రాజకీయ అక్రమ సంబంధం నిస్సిగ్గుగా నడుస్తోందని వ్యాఖ్యానించారు.

### గురుకుల హాస్టల్‌లో

## ఎలుకల కలకలం

**ఇద్దరు విద్యార్థులకు గాయాలు**



**హుజూరాబాద్, జూలై 25:** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లోని సైదాపూర్ బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో ఇద్దరు విద్యార్థులను ఎలుకలు కొరికాయి. దీంతో ఆ ఇద్దరితో పాటు గదిలో ఉన్న 10మంది విద్యార్థులను హుజూరాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించి టీటీ ఇంజక్షన్లు ఇప్పించారు. హాస్టల్‌కు సమీపంలో రైస్ మిల్లులు ఉండడంతో ఎలుకలు వస్తున్నాయని, బోన్లు ఏర్పాటు చేస్తున్నామని ప్రిన్సిపాల్ రాణి తెలిపారు. విద్యార్థులు క్షేమంగా ఉన్నారని చెప్పారు.

# మహబూబాబాద్ నుండి దంతాలపల్లి వరకు నేరుగా బస్ సేవలు




**తొలి సమయం జూలై 25 2025:**
నరసింహులపేట మండల కేంద్రంలోప్రజా ప్రయాణానికి కొత్త దిక్సూచి %-% నూతన బస్సు సేవలు ప్రారంభించిన ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ నరసింహులపేట మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ మరియు డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ నూతన బస్సు సర్వీసులను ప్రజల సేవలోకి తీసుకువచ్చారు. ఈ సౌకర్యం మహబూబాబాద్ నుండి దంతాలపల్లి, కౌసల్యదేవిపల్లి,గుండం రాజుపల్లి వరకు ప్రయాణించే ప్రజలకు మరింత అను కూలంగా నిలవనుంది. ముఖ్యంగా జంగిలిగొండ, కొత్తూరు వంటి అంతరించిపోయిన గ్రామాలకు ఇది ప్రయాణంలో తేలికతను కలిగించనుంది. ఈ సందర్భంగా డాక్టర్ రావ ంచంద్రనాయక్ మాట్లాడుతూ:"పేదల ప్రయాణ అవసరాలు గౌరవనీయమైనవి. అందువల్ల ప్రజల ప్రయాణాన్ని సౌకర్యవంతంగా, భద్రంగా మార్చడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నాం. ఈ బస్సు సర్వీసులు విద్యార్థులకు, ఉద్యోగస్తులకు, రైతులకు ఎంతో ఉపశమనం కలిగిస్తాయి" అని అన్నారు .ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి, రవాణా శాఖకు,ముఖ్యంగా గౌరవ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# వనపర్తి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ముందర

## చిట్యాల డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వరకు సిసి రోడ్లకు భూమి పూజ

**తొలి సమయం వనపర్తి జులై 25**
వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకులిబివనపర్తి పట్టణంలోని అభివృద్ధిలో భాగంగా 33 వ వార్డు శ్రీ శ్రీ వెంకటేశ్వర టెంపుల్ ముందర మరియు చిట్యాల రోడ్డు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కు సీసీ రోడ్ల పనులకు భూమి పూజ చేసిన వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపర్తి పట్టణంలోని అభివృద్ధిలో భాగంగా 33 వార్డుల్లో సిసి రోడ్లు డ్రైనేజీ పనులు కరెంటు స్తంభాలు వీధిలైట్లు పలు అభివృద్ధి పనులు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి సహకారంతో పట్టణంలోని అభివృద్ధి చేసుకోవడం జరుగుతుంది వనపర్తి పట్టణంలోని అభివృద్ధి చూసి ఓర్వలేని బీఆర్ఎస్ పార్టీ నాయకులు పది సంవత్సరాలు అధికారంలో ఉండి వనపర్తి పట్టణంలో సీసీ రోడ్లు డ్రైనేజీ కరెంటు స్తంభాలు వీధిలైట్లు వెయ్యకుండా వాళ్ల స్వార్థ రాజకీయాల కోసం కాంట్రాక్టర్ల కమీషన్ల కోసం చెరువు కట్టల మీద సిసి రోడ్లు వేసి అదే అభివృద్ధి అని చెప్పిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈనాడు వనపర్తి పట్టణంలో అభివృద్ధి జరుగుతుంటే ప్రెస్ మీట్ లు పెట్టి తప్పుడు ప్రచారం చేస్తున్నారు మీ స్వార్థ రాజకీయాల కోసం ప్రజలను మభ్యపెట్టి పది సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రభుత్వ డబ్బును దుర్వోగం చేయడం కరెక్ట్ కాదు అభివృద్ధి అంటే చెరువు కట్టల మీద సిసి రోడ్లు చెట్లు నాటడం కాదు అభివృద్ధి అంటే ప్రజలకు అవస రమయ్యే పనులు చేస్తే అది అభివృద్ధి అంటారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలలో రేవంత్ రెడ్డి సర్కారు వచ్చిన తర్వాత వనపర్తి పట్టణానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని వనపర్తికి తీసుకువచ్చి 1000 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఘనత మన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డిది అభివృద్ధి అంటే ఇది కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు హామీలు 10 లక్షల ఆరోగ్య భీమా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 500 కే గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇందిరమ్మ ఇండ్లు ప్రతి పేద కుటుంబానికి సన్నబియ్యం మహిళలకు మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులు ఇప్పించి మహిళా సంఘాలను ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తున్నారు రాజీవ్ యువ వికాస్ కొత్త రేషన్ కార్డులు లాంటి పథకాలు ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుంటే టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రతిపక్ష పాత్ర పోషించలేక బట్ట కాల్చి మీదేసినట్టు మాట్లాడడం సబబు కాదు వనపర్తి నియోజకవర్గం



కోసం నిరంతరం ప్రజల క్షేమం కోసం పనిచేసే నాయకుడు మన ప్రియతమ నాయకులు వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి వనపర్తి పట్టణంలో మార్నింగ్ లో భాగంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ఆ సమస్యను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నారు కావున ప్రజలారా ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మకండి మోసపోకండి మన ప్రజా ప్రభుత్వం రేపు జరగబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని వనపర్తి పట్టణ నాయకులు అన్నారుకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

# నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్



**తొలి సమయం నర్సింహులపేట 25.07.2025:**
నరసింహులపేట మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో నూతన ఆహార భద్రత రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్ర నాయక్ గారు ముఖ్య అతిథిగా హాజరై, అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, పేదల పక్షాన నిలుస్తూ వారి జీవితాల్లో మార్పు తీసుకుం ావడమే లక్ష్యంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంబి ంచింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం, అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది," అని తెలిపారు. అయితే గతంలో %దీ=వా% పార్టీ పాలనలో పేదల పట్ల తీవ్ర అన్యాయం జరిగిందని,10 సంవత్సరాలుగా ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ధ్వజమెత్తారు. "పేదలు ఎన్నిసార్లు మొర పెట్టినా ప్రభుత్వం స్పందించలేదు. కానీ ఇప్పుడున్న ప్రజాపాలనలో సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వం పేదల కష్టాలను గమనించి, వారికి సహాయం చేయడమే లక్ష్యంగా పనిచేస్తోంది," అని పేర్కొన్నారు. పార్టీలకతీతంగా, కులాలకు అతీతంగా అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. "గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యం దళారుల చేతుల్లోకి వెళ్ళే పరిస్థితిని తలచుకుంటే, నేడు ప్రతి పైసా నిజమైన లబ్ధిదారుని చేరేలా చూస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆహార భద్రతతో పాటు, సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనం," అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, మాజి ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తో భోజనం చేసిన ఎన్ఎస్‌యు ఐ కాంగ్రెస్ నాయకులు

**తొలి సమయం వనపర్తి జులై 25**
వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘ రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీని బదనాం చేసే పనిలో బిఆర్ఎస్ నాయకులు మంగళవారం రోజు రేవంత్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక మూడు నెలల బియ్యం ఒకటే నెలలో ఇచ్చిన రేవంత్ రెడ్డి ని ఆ బియ్యం బాగోలేదని పురుగులు పట్టిన బియ్యం ఇస్తున్నారని తెలియని అమాయకులతో టిఆర్ఎస్ నాయకులు చెప్పించి రాక్షసానందం పొందారు విషయం తెలుసుకున్న ఎన్ ఎస్ యు ఐ టీం బాయ్స్ హై స్కూల్లో పనిచేసే లింగమ్మ అనే వంట మనిషిని కలిసి విషయం తెలుసుకొని స్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి స్కూల్ లో " విద్యార్థుల తో భోజనం చేస్తూ భోజనం అలా ఉంది అని అడిగితే ..? విద్యార్థులు అందరూ సంతోషంగా భోజనం బాగుంది అని "థాంక్ యూ రేవంత్ అన్న థాంక్ యూ మేఘ అన్న " అని విద్యార్థులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది .పాఠశాల లో మీకు ఏమన్నా బకాయి బిల్లులు ఉంటే ఎమ్మెల్యే ని అడిగి సమస్యను పరిష్కరిం చుకోవాలని ఇలా బిఆర్ఎస్ నాయకులు చేసే దుష్ప్రచార పనులకు అక్రమాలకు అమాయకులు బలి కావద్దని రేవంత్ రెడ్డి ఇస్తున్న బియ్యం ఎలా ఉన్నాయో ఆరోజు మాట్లాడిన లింగమ్మ అనే వ్యక్తిని అడిగి తెలుసుకొని తెలిసి తేలిక బిఆర్ఎస్ వాళ్లు చేసే దుష్ప్రచారాలకు వారు చెప్పే మాటలకు నమ్మి మోసపోవద్దని వారికి తెలియ జేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ నాయకులు లక్కాకుల సతీష్ , పాకనటి కృష్ణ ,లతీఫ్ , ఎస్ . ఎల్. న్ రమేష్ , బ్రహ్మం చారి నారాయణ , ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు శ్రీకాంత్ , అనిల్ , నరేష్ యాదవ్ , అబ్రార్ , భాను యూత్ కాంగ్రెస్ నాయకులు వాకిటి ఆదిత్య , దిలీప్ గౌడ్ తదుతారులు పాల్గొనడం జరిగింది.



# నరసింహుల పేట మండల కేంద్రంలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం

**తొలి సమయం నర్సింహులపేట 25.07.2025 :**



(PHC) హాస్పటల్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని డోర్నకల్ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ గారు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ నిధులతో రూ. 1 కోటి 16 లక్షల వ్యయంతో ఈ హాస్పటల్ నిర్మాణం చేపట్టబడనుంది. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు, మండల అధ్యక్షులు, జిల్లా స్థాయి నాయకులు, సంబంధిత శాఖల అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్రనాయక్ గారు మాట్లాడుతూ "ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. మరిపెడ మండల కేంద్రంలో హాస్పటల్ నిర్మాణం ద్వారా స్థానిక ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి."జై బాపు %-% జై భీం జై జగత్‌పేదల హక్కులకు గౌరవం ప్రజల సంక్షేమమే లక్ష్యం.

# మహబూబాబాద్ నుండి తొర్రూర్ వరకు నేరుగా బస్ సేవలు

**తోలి సమయం జూలై 25 2025:**




నరసింహులపేట మండల కేంద్రంలోప్రజా ప్రయాణానికి కొత్త దిక్సూచి నూతన బస్సు సేవలు ప్రారంభించిన ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ నరసింహులపేట మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ మరియు డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ నూతన బస్సు సర్వీసులను ప్రజల సేవలోకి తీసుకువచ్చారు. ఈ సౌకర్యం మహబూబాబాద్ నుండి దంతాలపల్లి, కౌసల్యదేవిపల్లి,గుండం రాజుపల్లి వరకు ప్రయాణించే ప్రజలకు మరింత అనుకూలంగా నిలవనుంది. ముఖ్యంగా జంగిలిగొండ, కొత్తూరు వంటి అంతరించిపోయిన గ్రామాలకు ఇది ప్రయాణంలో తేలికతను కలిగించనుంది. ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ:"పేదల ప్రయాణ అవసరాలు గౌరవనీయమైనవి. అందువల్ల ప్రజల ప్రయాణాన్ని సౌకర్యవంతంగా, భద్రంగా మార్చడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నాం. ఈ బస్సు సర్వీసులు విద్యార్థులకు, ఉద్యోగస్తులకు, రైతులకు ఎంతో ఉపశమనం కలిగిస్తాయి" అని అన్నారు.ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి, రవాణా శాఖకు,ముఖ్యంగా గౌరవ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# లైసెన్స్‌డ్ సర్వేయర్ల పరీక్షలు

## గ్రామ పరిపాలన అధికారుల పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



**తొలి సమయం, మహబూబాబాద్ జులై 25:**
లైసెన్సుడ్ సర్వేయర్ల పరీక్షలు,గ్రామ పరిపాలన అధికారుల పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారుశుక్రవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ లతో కలిసి కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, సమీక్ష సమావేశం నోడల్ అధికారులకు, అబ్జర్వరస్, చీఫ్ సూపర్డెంట్ లకు, ఇన్విజిలేటర్లకు శిక్షణ నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈనెల 27 ఆదివారం రోజు లైసెన్సుడు సర్వేయర్ పరీక్షల నిర్వహణ కోసం అనంతరం రోడ్డు లోని తెలంగాణ మోడల్ స్కూల్ లో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, (181) మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతారని, ఉదయం 10 గంటల నుండి 1 వరకు, 2 నుండి 5 గంటల వరకు రెండు దఫాలుగా పరీక్షలు జరుగుతాయని తెలిపారు,అలాగే పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో (జిపిఓ) గ్రామ పరిపాలన అధికారుల పరీక్షలు ఉదయం 10:00 నుండి 1 వరకు నిర్వహించడం జరుగుతుందని, (56) అభ్యర్థులు పరీక్షలకు హాజరవ్వడం జరుగుతుందని అన్నారు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరీక్షల నిర్వహణ కోసం నోడల్ అధికారులు, అబ్జర్వర్లు, చీఫ్ సూపర్డెంట్లు, ఇన్విజిలేటర్లు, పరీక్షల నిర్వహణ నిమిత్తం నియమించడం జరిగిందని వారికి నిబంధన ప్రకారం శిక్షణ తర్ఫీదు ఇవ్వడం జరిగిందన్నారు, సంబంధిత పరీక్షా కేంద్రాలలో కావలసిన అన్ని మౌలిక వసతులు ఏర్పాట్లు సిద్ధం చేయాలని, భద్రతా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బంది పోలీస్ అధికారులను ఆయన ఆదేశించారు, ఈ సమావేశంలో ఏడి ల్యాండ్ సర్వే నరసింహమూర్తి, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, ఎడిహెచ్ మరియన్న, వేముల సురేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సంబంధిత పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

తొలి సమయం


# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు కంప్యూటర్

## కంప్యూటర్ తరగతులు వనపర్తి జిల్లా గ్రామీణ విద్యలో కొత్త శకం



**తొలి సమయం వనపర్తి జులై 25**

విద్యాశాఖపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రత్యేక చొరవలి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడంతో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సైతం విద్యాశాఖ పై ప్రత్యేక దృష్టిని పెడుతున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు ప్రాథమిక స్థాయిలోనే అయా సబ్జెక్టులపై పట్టు సాధించి భయం వదిలేస్తే ఇక జీవితంలో వెనుకంజ వేయరనే విషయాన్ని గ్రహించి ప్రాథమిక పాటశాల స్థాయిలోనే విద్యా సామర్థ్యాలు పెంచేందుకు సబ్జెక్టు పై అవగాహన పెంచి భయాన్ని పోగొట్టేందుకు ఆధునిక పద్ధతుల్లో డిజిటల్ విద్యను బోధిస్తున్నారు. దీనికితోడు ప్రస్తుతం తెలంగాణాలోని ప్రతి విద్యార్థికి ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్య పెన్ పర్మేనేంట్ ఎడ్యుకేషన్ నెంబర్ ను కేటాయించడం గమనార్హం. ముందుగా పాటశాలలో 3వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులలో ఎవరైతే విద్యలో వెనుకబడి ఉన్నారో అలాంటివారిని గుర్తించి వారికి కంప్యుటర్ ద్వారా ఆర్టిఫిషియల్ విద్యను అందిస్తున్నారు. ఇందులో భాషా సబ్జెక్టులతో పాటు లెక్కల సబ్జెక్టు బోధించడం జరుగుతుంది. కంప్యూటర్ ముందు కూర్చునే విద్యార్థి ఏ విద్యార్థికి ఆ విద్యార్థి తన పెన్ నెంబరుతో లాగిన్ అయి సబ్జెక్టు ఎంపిక చేసుకుంటే కంపూటర్ విద్యా బోధనా ప్రారంభిస్తుంది. ముందుగ కంప్యూటర్ ఒక ప్రశ్నను సందిస్తుంది అది విద్యార్థి పరిష్కరిస్తే ముందుకు వెళ్లి మరో ప్రశ్నను సందిస్తుంది. ఒకవేళ ప్రషకు సమాధానం తప్పు చెప్పిన, లేదా విద్యార్థి చేయలేకపోయినా కంప్యూటర్ విద్యార్థికి అర్థమయ్యే విధంగా ఇంకా చిన్న ప్రశ్న సందిస్తుంది విద్యార్థికి సులువుగా అర్థమయ్యే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది. విద్యార్థి ఎంతవరకు నేర్చుకున్నాడో ఆటోమేటిక్ గా తదుపరి క్లాస్ కు నిక్షిప్తం చేసుకుంటుంది. తదుపరి క్లాస్ లో అక్కడి నుండి ప్రారంభిస్తుంది. దీనిద్వారా విద్యార్థికి సులువుగా అర్థం కావడమే కాకుండా విద్య పట్ల కంప్యూటర్ పరిజ్ఞానం పట్ల మంచి పట్టు సాధిస్తారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చొరవతో వనపర్తి జిల్లాలోని ప్రాథమిక ఉన్నత పాటశాలలు, ప్రాథమిక పాటశాలలు ఒకే చోట ఉన్న 23 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక మౌలిక సదుపాయాలతో కంప్యూటర్ ఆధారిత తరగతులను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని మూడో తరగతి నుంచి 5 తరగతి వరకు చదువుతున్న 471 మంది విద్యార్థులు ఆర్టిఫిషియల్ విద్యను రోజుకు 30 నిమిషాల పాటు ప్రత్యేక తరగతి ద్వారా నేర్చుకుంటున్నారు. దీని వల్ల విద్యార్థులు తక్కువ సమయంలోనే పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకోగలుగుతున్నారు. వారు క్లాస్‌రూమ్ లో మనోధైర్యంతో పాల్గొంటున్నారు. ముఖ్యంగా తనపట్ల తనకు నమ్మకాన్ని పెంపొందించుకొని చదువు పట్ల భయాన్ని దూరం చేసుకుంటున్నారు. ఈ వినూత్న కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వానికి విద్యా రంగంపై ఉన్న నిబద్ధతకు, ప్రత్యేక దృష్టికి ఉదారణగా నిలుస్తోంది. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రత్యేక చొరవ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాల అమలులో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విశేష పాత్ర పోషిస్తున్నారు. విద్యారంగానికి ప్రాధాన్యత ఇచ్చి, ప్రాథమిక పాటశాలల్లో బోధిస్తున్న ఉపాధ్యాయులకు కంప్యూటర్ శిక్షణ అందించి విద్యార్థులకు ప్రతిరోజూ ఎ.ఐ. విద్యా బోధన జరిగే విధంగా క్రమం తప్పకుండ పర్యవేక్షణ చేస్తున్నారు. జిల్లా విద్యాధికారి, మండల విద్యా అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో 23 ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్లు ఏర్పాటు చేయడమే కాకుండా ఇంటర్నెట్, విద్యార్థులకు హెడ్ సెట్ ఇతర మౌలిక సదుపాయాల్ని అందజేసి ప్రోత్సహిస్తున్నారు. తల్లిదండ్రుల స్పందనఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల ప్రగతిని గమనించిన తల్లిదండ్రులు ఈ కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముందుగా చదవడంలో వెనుకబడిన తమ పిల్లలు ఇప్పుడు పాఠశాలలో ఆసక్తితో పాల్గొంటున్నారని చెబుతున్నారు. కంప్యూటర్ విద్య నేర్పిస్తుండటంతో గ్రామంలో ఇప్పటిదాక తమ పిల్లలను ప్రైవేట్ పాతశాలలకు పంపిస్తున్న వారు ఇప్పుడు ప్రభుత్వ పాతశాలకు పంపేందుకు ఆసక్తి చూపుతున్నారు.

# గద్వాల నుండి పెబ్బేరు మీదుగా జులై 27న వనపర్తికి

## మర్రికుంట1000 ద్విచక్ర వాహనాలతో ఘన స్వాగతం - నగర వీధుల గుండా భారీ ర్యాలీ

**తొలి సమయం వనపర్తి జిల్లా 25**

నిరంజన్ రెడ్డి పై వ్యతిరేకత సున్నా శాతం కూడా తగ్గలేదు చిన్నారెడ్డి మేఘా రెడ్డి వర్గ విభేదాలు కుర్చీ కొట్లాటలు నియోజకవర్గ అభివృద్ధికి ఆటంకం ప్రజలు వద్దనుకున్న నిరంజన్ రెడ్డి మరియు చిన్నారెడ్డి మేఘా రెడ్డి అంతర్గత కుమ్ములాటలు కుర్చీల కొట్లాట బిజెపికి ఆయుధంగా మారను న్నాయి. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్..రామచంద్రరావు వనపర్తి జిల్లా పర్యటన నేపథ్యంలో ఈరోజు లక్ష్మి కృష్ణ గార్డెన్స్ బ్యాంకిట్ హాల్లో బిజెపి జిల్లా అధికార ప్రతినిధిజిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశంనిర్వహించడం జరిగింది .ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు ఈ నెల27న వనపర్తి జిల్లా పర్యటనకు రానున్నారని పెబ్బేరు మీదుగా రానున్న రాష్ట్ర అధ్యక్షులకు వనపర్తి జిల్లా కేంద్రం మర్రికుంట దగ్గర దగ్గర జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలకనున్నారని మర్రికుంట నుండి జిల్లా కేంద్రంలోకి దాదాపు 1000 ద్విచక్ర వాహనాల ర్యాలీతో నగర వీధుల గుండా పట్టణంలో ర్యాలీ నిర్వహించ ˊనున్నారని అనంతరం లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో 3000 మంది కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం జరగనుందని రాష్ట్ర అధ్యక్షుల పర్యటన విజయవంతనికై ప్రతి మండలానికి ఒక ముఖ్య నాయకుడు బాధ్యత తీసుకొని 9 మండలాలలో సన్నాహక సమావేశాలు జరిపామని గత స్థానిక ఎన్నికల్లో 50% పోటీ చేసే అవకాశం ఉండేదని కానీ ఇప్పుడు ప్రతి ఎంపీటీసీ/ జడ్పిటిసి స్థానానికి ముగ్గురు నలుగురు పోటీ పోటీపడే అభ్యర్థుల జాబితా జిల్లా పార్టీకి అందిందని రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం ప్రతి ఒక్క స్థానానికి బిజెపి పోటీలో ఉంటుందని టిఆర్ఎస్ లేదా ఏ పార్టీతో కూడా లోపాయి గారి ఒప్పందం పెట్టుకునే దుస్థితి బిజెపికి లేదని ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాల్లో 100% బిజెపి అభ్యర్థులు అన్ని స్థానాల్లో బిజెపి గుర్తుపైనే పోటీ చేయనున్నారని స్పష్టం చేశారూ. తక్కువ సమయంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకత నెలకొందని రైతు భరోసా ద్వారా వ్యతిరేకతను అధిగమించాలని చూసినా సాధ్యం కాలేదని వడ్లకు ఇస్తానన్న బోనస్ గత పంటకిచ్చి ఈ పంటకు ఎగొట్టాడని మహిళలకు 2500/- ఇవ్వలేదని నిరుద్యోగ భృతి పంగనామం పెట్టాడని పెన్షన్ 4000/- చేస్తానని మాట తప్పేడని ఏ గ్రామంలో సంపూర్ణ రుణమాఫీ కాలేదని కౌలు రైతులు రైతు కూలీలకు రైతు భరోసా జాడేలేదని ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎన్నికలు వస్తున్నాయని హడావిడిగా ముగ్గు పోస్తున్నారని ఎక్కడ కూడా క్లారిటీ లేదని ప్రభుత్వానికి అధికారుల మధ్య సమన్వయ లోపంతో చ ంది ప్రజలు తమ ఇళ్ళను కూల్చి వేసుకున్నారని తీరా ముగ్గు పోసే సమయానికి జాగ తక్కువ ఉందని ఇళ్ళను ఇవ్వకపోవడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని అదేవిధంగా పెరిగిన ధరలతో ఐదు లక్షలతో ఇంటి నిర్మాణం చేయలేరని ఇల్లు పూర్తి కాకుండా ప్రజలు అప్పుల పాలు కానున్నారని పేర్కొన్నారు.బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పరిపాలన చూసిన ప్రజలు కుటుంబ పాలన అవినీతి పెరిగిపోవడంతో టిఆర్ఎస్ ను ఓడించారని ప్రస్తుతం కూడా కవిత లిక్కర్ దందా పార్టీ వ్యతిరేక వ్యవహారం, కేసీఆర్




బయటికి రాకపోవడం కాలేశ్వరం అవినీతిలో అధికారుల సోదాల్లో కోట్లాది డబ్బులు నగలు బంగారం ఆస్తులు దొరకడం ఫోన్ టాపింగ్ కాలేశ్వరం కుంగిపోవడం తదితర వ్యవహారాలతో టిఆర్ఎస్ మళ్లీ గెలిచే అవకాశం లేదని గత ఎన్నికల్లో వనపర్తిలో ఓడిపోయిన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మీద వ్యతిరేకత ఒక్క శాతం కూడా తగ్గలేదని కాంగ్రెస్ పార్టీలో మెగా రెడ్డి చిన్నారెడ్డి లు గ్రూపు తగాదాలు అంతర్గత కుమ్ములాటలతో వనపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడంలో పూర్తిగా విఫలం చెందారని వనపర్తి ప్రజలు వద్దనుకున్న నిరంజన్ రెడ్డి, చిన్నారెడ్డి మెగా రెడ్డి వర్గ విభేదాలు అంతర్గత కొమ్ములాటలు బిజెపి కి ఆయుధంగా మారనున్నాయని స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని వెనక్కి నెట్టి బిజెపి గెలువనుందని ధీమా వ్యక్తం చేశారు పాత్రికేయ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి శ్రీశైలం జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు జిల్లా ఉపాధ్యక్షుడు బండారు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలి

## మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి - సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 52000 వేల మంది గ్రామ పంచాయితీ ఉద్యోగులు పనిచేస్తున్నారని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు ఇనుగుర్తి మండల కేంద్రంలో తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సమావేశం యాకలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, మండల కార్యదర్శి మండల కార్యదర్శి జల్లే జయరాజ్ హాజరై మాట్లాడారు సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ మాట్లాడుతూ . మీరు పారిశుధ్యం మంచినీటి సరఫరా వీధిలైట్లు డంపింగ్ యార్డ్ హరితహారం వైకుంఠధామాలు పల్లె ప్రకృతి వనాల నిర్వహణతో పాటు ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నారు. కానీ కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వాలు గాలికి వదిలేస్తున్నాయి అన్నారు అట్టడుగు పంచాయతీ సిబ్బందికి సిఐటియు యూనియన్ అండగా నిలబడి అనేక ఆందోళన పోరాటాలు సభ్యులు చేసి అనేక హక్కులు సాధించి పెట్టింది సిఐటియు అన్నారు. పంచాయతీ సిబ్బందికి నష్టదాయకమైన పని భారాన్ని పెంచి వారిని బానిసలుగా మార్చే మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేసి జీవో నెంబర్ 51 సవరణ చేసి కొనసాగించడం రెండో పిఆర్సి పరిధిలోకి తీసుకురావడం వేతనాలు పెంపు ఉద్యోగ భద్రత పర్మినెంట్ చేయాలని అన్నారు అర్హత కలిగిన వారికి ప్రమోషన్లు ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలనిరాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా గుజ్జునూరి ప్రసాద్,



కార్యదర్శి ఇస్లావత్ నవీన్, కోశాధికారి పప్పుల ఉమా ఉపాధ్యక్షులుగా తమ్మడపల్లె నాగయ్య, ఆరెపల్లి రాధా, సహాయ కార్యదర్శిగా చందు గౌరవ అధ్యక్షులుగా బూర యాకలక్ష్మీ, గౌరవ సలహాదారులుగా బోల్ల రాములు కమిటీ సభ్యులుగా గడ్డం యాదగిరి రామస్వామి గోపందాసు ఎల్లయ్య సతీష్ గుజ్జునురి యాగమ్మ తమ్మడపల్లి సుగుణమ్మ సంతోష్ అఖిల్ జల్లె కుమార్ రఘు శ్రీను దర్గయ్య మంజుల సిహెచ్ యాకమ్మ సిహెచ్ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే పాలన ఇది ప్రజా పాలన

## కోరం కనకయ్య ,ఇల్లందు శాసనసభ సభ్యులు.



**తొలి సమయం, ఇల్లందు.జూలై, 25.**

గత బి ఆర్ యస్ పార్టీ సర్కార్ హయాంలో ఐదేళ్లలో ఏనాడు ఎమ్మెల్యే ని కలిసే అవకాశం ప్రజలకు దక్కలేదని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు,కానీ కాంగ్రెస్ పాలనలో ప్రజల వద్దకే ఎమ్మెల్యేలు, మంత్రులు, వస్తున్నారని తెలిపారు, శుక్రవారం ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 1-24 వార్డులలో కళ్యాణ లక్ష్మి/షాదీముబారక్ చెక్కులు మరియు కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల గృహాలకి స్వయంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య వెళ్లి స్వయంగా చెక్కులను మరియు రేషన్ కార్డులను అందించి, ప్రతి వార్డులో ప్రజల సమస్యలనీ అడిగి తెలుసుకుంటూ, పరిష్కార దిశగా ముందుకు వెళ్లాలని అధికారులను సూచించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య . వార్డులోని ప్రజలు జననేత అయిన, ఎమ్మెల్యే కోరం కనకయ్య కి అడుగడుగునా జనం నిరాజనం పడుతూ, హారతులు ఇస్తూ, పూలతో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్లు దమ్మలపాటి వెంకటేశ్వర్లు, శ్రీమతి యదలపల్లి అనసూయ, ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు, ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులు దొడ్డ డానియల్, ప్రధాన కార్యదర్శి %% ఎండి జాఫర్, హరిహర క్షేత్ర ఆలయ కమిటీ చైర్మన్ గందే సదానందం, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, బొల్లా సూర్యం, చిల్లా శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్స్ పత్తి స్వప్న, దళితరత్న మేకల శ్యామ్ మాదిగ, వార రవి, అంకపాక నవీన్, ఆజాం, కొక్కు నాగేశ్వరరావు,1-24 వార్డుల కార్యకర్తలు: సైదా మియా, ఎర్రసంగి ఎంకన్న, బొత్స ఎంకన్న, విజయ, మున్నా, చిల్లా భారతి, నాని, కుమార్, శంకర్, శ్రీను, కమల్ కోరి, గోపగాని రాజు, పడిదల నవీన్, ఎండి యాకూబ్, చనమల రామకృష్ణ, సాతెల్ల గిరి, నేలమర్రి నాగరాజు, మలిపెద్ది కమలాకర్, తుపాకుల సైదులు, రవిశంకర్, మెరుగు కార్తీక్, స్కూటీ శీను, ఎల్లయ్య, గోచికొండ శ్రీదేవి, లోకేష్, పెద్దినేని హరినాథ్ బాబు, పండు, రాకేష్, బక్కతట్ల వెంకన్న, బొల్లి రాజు, ఎస్కే సలీం, ఆవునూరి గణేష్, బొజ్జ రాణి, వాసుదేవ్, చిన్ని సింగ్, సుదర్శన్ కోరి, కొండపల్లి సంపత్, బిల్లా కంటి పద్మ, ఉలింగ సతీష్, జీవి భద్రం, లింగంపల్లి శ్రీనివాస్, బొబ్బిలి సాగర్, రవి, పెండ్యాల రాజు, కంచర్ల శీను, పందిళ్ళ వెంకటేశ్వర్లు, అను బాబు, యూత్ కాంగ్రెస్ ఈసం లక్ష్మణ్, చింతలచెరువు వేణు, నిలపు రమేష్, చిన్ని, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు, బండి ఆనంద్, డి శివకుమార్, మేకల రాజేష్, వీర, పింగిలి నరేష్, మహిళా కమిటీ, యూత్ కాంగ్రెస్, ఐఎన్టీయూసీ నాయకులు, పట్టణ మండల నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యరంగంలో ఖాళీ గా ఉన్న డాక్టర్, నర్సు, ఫార్మాసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు బర్తి చేయాలి

## కొమరారం ప్రాథమిక కేంద్రాన్ని 25 పడకల ఆసుపత్రి గా మార్చాలి

## మోతీలాల్, పి వై ఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు.




**తొలి సమయం, ఇల్లందు జూలై, 25.**

ఇల్లందు మండలం కొమరారం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పి హెచ్ సి) ముందు ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.పి వై ఎల్ జిల్లా నాయకుడు జోగా క్రిష్ణ అధ్యక్షతన జరిగిన ఈ ఆందోళన కార్యక్రమం లో రాష్ట్ర కమిటీ సభ్యుడు మోతిలాల్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం, వైద్య రంగ సమస్యలు పరిష్కారం చేయడం లో పూర్తిగా విఫలంఅయింది అని. వర్షాకాలం సీజన్లో టైఫాయిడ్, మలేరియా, డెంగీ లాంటి విషజ్వరాలు వస్తున్నాయి అని, వ్యవసాయ పనులు ప్రారంభం అయింది అని .పాములు, తెలు ,విష సర్పాల తో ప్రమాదం పొంచి ఉన్నది అని, వాక్సిన్ అందుబాటులోఉంచాలని దోమతేరలు పంపిణి చేయాలనీ, ఏజెన్సీ ప్రాంతంలో మెడికల్ క్యాంపు లు ఏర్పాటు చేయాలనీ,కొమరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయి ని పెంచాలని, 25 పడకల ఆసుపత్రి గా మార్చాలని,ఒక గైనకలజిస్ట్ ని ఏర్పాటు చేయాలనీ, జిల్లా లో ఏఎన్ఎం, నర్సింగ్, డాక్టర్ పోస్ట్ లు ఖాళీ గా ఉన్నాయి అని, వెంటనే బర్తిచేయాలనీ, లేకుంటే జిల్లా వైద్య కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని, ప్రగతిశీల యువజన సంఘం( పి వై ఎల్)ఆధ్వర్యంలో రాష్ట్ర వైద్యశాఖ ని కార్యాలయాన్ని - వైద్యాశామంత్రిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో పోచారం మాజీ సర్పంచ్ శ్రీను, బోయి తండా మాజీ సర్పంచ్ సంతు,కొమరారం మాజీ ఉప సర్పంచ్ మూడు మాలు, %ర్యూ% నాయకులు కిషోర్, మాలు, లక్ష్మన్, రమేష్, బావుసింగ్, హరి, శ్రీను, నాగేష్, సునీల్, సుమన్, భద్రయ్య, పాపన్న, నరసయ్య, జీవన్, క్రిష్ణ, ధర్మన్న, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## లారీ బోల్తా : రాకపోకలకు అంతరాయం



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట జూలై 25**
అశ్వరావుపేట మండలంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డు ప్రమాదంలో లారీ అదుపుతప్పి బోల్తా పడిన ఘటన అశ్వారావుపేట – ఉట్లపల్లి సమీపంలో జరిగింది. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. లారీ రోడ్డుపై బోల్తా పడటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ ఘటనలో భాగంగా ముందు నుంచి గాని వెనుక నుంచి గాని వాహనాలు రాకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. అందుబాటులో ఉన్న స్థానిక ప్రజలు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకొని, లారీని రోడ్డు సైడ్ కు తొలగించి రాకపోకలకు అంతరాయం కలగకుండా పనులు చేపట్టారు.

## రాబోయే ఎన్నికల్లో గెలుపు మాదే అంటున్న బిఆర్ఎస్ కార్యకర్తలు



**బచ్చన్నపేట జూలై 25 తొలి సమయం న్యూస్**
జనగాం జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామంలో బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కోపురపు సిద్ధారెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరోగ్య ప్రదాత డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం అబ్జర్వేర్ల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి ఏక గ్రీవ తీర్మానం చేయడం జరిగింది . రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో పార్టీ ఏ అభ్యర్థిని సూచించిన భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కార్యకర్తలందరూ ఏకగ్రీవంగా తీర్మానించారు ఎమ్మెల్యే ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని కార్యకర్తలందరూ ఆశాభావం వ్యక్తం చేశారు సమావేశంలో మల్గ సిద్ధిరాములు తాటికొండ రామాంజనేయులు కోడూరు శివకుమార్ గౌడ్ వేముల లక్ష్మణ్ గౌడ్ తేలు శ్రీనివాస్ ఏంటే శ్రీనివాస్ యాట ప్రభాకర్ చల్ల మైపాల్ రెడ్డి ఇటికాల అభినయ్ అంబాల క్రాంతి కుమార్ కలకుంట్ల స్వామి ఈసం బిక్షపతి చల్ల కిషన్ ఉప్పరి రఘుపతి కలకుంట్ల కృష్ణ గునుగంటి అశోక్ పారుపల్లి రాములు కర్రె మల్లేష్ చెవిటి రామయ్య బందెల నర్సింలు తేలు బైరయ్య తదితరులు పాల్గొన్నారు

## జూలై 28 న మధ్యాహ్న భోజన కార్మికుల కలెక్టరేట్ ధర్నా జయప్రదం చేయండి సీఐటీయూ



**తొలి సమయం, ఇల్లందు.జూలై, 25.**
రాష్ట్ర ప్రభుత్వం స్కూళ్ల లో మధ్యాహ్న భోజనం లో వెజిటెబుల్ బిర్యానీ , రెండు కూరలు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం బాగానే ఉందని మెనూ చార్జీలు పెంచకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి అన్నారు. ప్రభుత్వం గుమ్మిలో బియ్యం గుమ్మిలో ఉండాలి కానీ పిల్లలు మాత్రం బలిష్టంగా ఉండాలి అనడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. నిధులు విదిల్చకుండా, పెంచ కుండా మెనూ ఎలా అమలు చేయాలని వాపోయారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గత ఆర్థిక సంవత్సరం నుండి రావలసిన బిల్లులు జీతాలు ఇవ్వక పోగా కొత్త మెనూ అమలు చేయాలని స్కూళ్ళలో వత్తిడి తేవడం సరికాదని ఈ సమస్యల పరిష్కారం కోసం జూలై 28 తేదీన కలెక్టరేట్ వద్ద ధర్నా చేయనున్నట్లు ఈ విషయమై ఇల్లందు మండల విద్యా శాఖ కార్యాలయ సిబ్బంది కి వినతి పత్రాన్ని సమర్పించారు ఈ కార్యక్రమం లో మధ్యాహ్న భోజన యూనియన్ సీఐటీయూ మండల కార్యదర్శి కుమారి, మండల నాయకురాలు ఎల్కపల్లి ఐలమ్మ లు పాల్గొన్నారు.

# ఏసీబీకి పట్టుబడ్డవారిని శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించాలి

### అవినీతిపరులను మళ్లీ ఉద్యోగంలోకి తీసుకుంటే ఏసీబీ శాఖను అవమానపరిచినట్లే

### ఎన్ హెచ్ ఆర్ సి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు బూర్ల వంశీ



**తొలి సమయం పెద్దపల్లి టౌన్ 25:**
అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కు పట్టుబడ్డవారిని శాశ్వతంగా ఉద్యోగం తొలగించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బూర్ల వంశీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఏసీబీ నిర్వహించే దాడులలో లంచాలు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా దొరికిన వారు ఎలా సుద్ధపూసలు అవుతారని, అసలు వారు నిర్దోషులు ఎలా అవుతారని ఆయన అన్నారు. కోర్టులలో నిర్దోషులమని క్లీన్ చీట్ తెచ్చుకొని మళ్లీ వారు ఉద్యోగంలోకి వస్తే ఇంకా వారి ఆగడాలకు హద్దు, అదుపు ఉండదని ఆయన అన్నారు. ఒక రకంగా చెప్పాలంటే అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) ను అవమానపరిచినట్లేనని ఆయన అన్నారు. ఏసీబీకి చిక్కిన కూడా కోర్టుల ద్వారా మళ్లీ ఉద్యోగంలోకి రావచ్చుననే అభిప్రాయం ఇప్పటికే ఉందని కాబట్టి పూర్తి ఆధారాలతో పట్టుబడ్డ వారిని శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించాలని ఆయన ప్రభుత్వానికి కోరారు. లేనట్లయితే ఏసీబీ పట్ల ఎవరికి భయం, భక్తి ఉండవని ఆ శాఖను ఎవరూ పట్టించుకోరని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అవినీతి అక్రమార్కులపై చర్యలు తీసుకునే విషయంలో ఏసీబీకి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని వారు తీసుకునే నిర్ణయాన్ని న్యాయస్థానాలు, ప్రభుత్వాలు గౌరవించాలని ఆయన కోరారు. ఏసీబీకి చిక్కిన అవినీతి అక్రమార్కుల విషయంలో చట్టాలను కఠినతరం చేయాలని, దోషులను శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించి, వారి ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే విధంగా గౌరవ కోర్టులు, ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని ఆయన కోరారు. ప్రతి రెవిన్యూ డివిజన్ కేంద్రాలలో ఎసిబి కోర్టులను ఏర్పాటు చేయాలని, ప్రజాధనం కాపాడడానికి ఏసీబీకి సమాచారం అందించిన వారిని దేశభక్తులుగా పరిగణించాలని, వారికి అర్హతను బట్టి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త కమలాకర్, నాయకులు రాజ్యలక్ష్మి, నంబయ్య, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కి మెమొరాండం



**తొలిసమయం, ఇల్లందు.జూలై, 25.**
ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో శ్రీ కోరం కనకయ్య ఎమ్మెల్యే ఇల్లందు నియోజకవర్గ గారిని కలసి మెమోరండం ఇవ్వడమైనది అనంతరం శ్రీ శ్రీనివాస్ రాష్ట్ర అధ్యక్షులు ఆదివాసి సంక్షేమ పరిషత్ గారు మాట్లాడుతూ ఈనెల 28న జరగనున్న ట్రైబల్ అడ్వైజర్ కమిటీ ఎజెండలో నమోదు చేసి ఈ క్రింది అంశాలపైతీర్మానంచేయాలనికోరడమైనది ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసి నిరుద్యోగులు ఎదురొ్కంటున్న ఉద్యోగ సమస్యలు పరిష్కారానికి 31శాఖలను కలుపుకొని జీవో ఎంఎస్ నెంబర్ 3ను చట్టం చేసే విధంగా తీర్మానం చేయుట. ఏజెన్సీ పరిధిలోని అన్ని శాఖ ల ప్రమోషన్ లో %+ూవీం చీశీ% 2 ద్వారా అడ్వాకసి అనే విధానం తెచ్చి రూల్ అఫ్ రిజర్వేషన్ కూడా వర్తించకుండా మనం పూర్తిగా అన్యాయం అవుతున్నము కావున ఈ విధానం ఏజెన్సీ నందు చెల్లనేరాదుకావునఈనురద్దుచేయాలిఏజెన్సీ ప్రాంత పరిపాలన సౌలభ్యం కోసం షెడ్యూల్ ప్రాంతం మండలాలను కలిపి ప్రత్యేక జిల్లా చేసే విధంగా తీర్మానం చేయుట పైన తెలుపబడిన సమస్యలను ట్రైబల్ అడ్వైజర్ కమిటీ ఏజెండాలో నమోదు చేసి వాటిపై తీర్మానం చేయాలని కోరడమైనది. ఈయొక్క కార్యక్రమంలో మంకిడి సురేష్ జిల్లా ఉపాధ్యక్షులు మహబూబాబాద్ జిల్లా, సనప గోవర్ధన్ జిల్లా కార్యదర్శి లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఊకె చైతన్య డివిజన్ అధ్యక్షులు కొత్తగూడెం ,చింత ఉపేందర్ మండల అధ్యక్షులు ఇల్లందు, ఈసాల రామచంద్ర మండల ఉపాధ్యక్షులు ఇల్లందు, రాకేష్, బచ్చల భాస్కర్ మరియు కిన్నెర వినోద్ మొదలగువారు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేద ప్రజల కళ్ళలో ఆనందం

### బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి



**బచ్చన్నపేట జూలై 25 ప్రజా అక్షరం ప్రతినిధి**
ఎన్నో ఏళ్లుగా పెద్దప్రజలు కంటున్న సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఇంద్ర నగర్ కాలనీ చెందిన కొల్లూరి రమేష్ కవితలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని కొబ్బరికాయలు కొట్టిన అనంతరం మాట్లాడారు అనంతరం లబ్ధిదారులు రమేష్ కవితలు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మా సొంతింటి కల నెరవేరినందుకు చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి కి సహకరించిన మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జిల్లా సందీప్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆవదూత శ్రీనివాస్, దేవరకొండ రమేష్,వేణు వందన, వడ్డేపల్లి వెంకటరెడ్డి, సిద్దేశ్వర స్వామి దేవస్థాన డైరెక్టర్ రామకృష్ణ, టౌన్ ఉపాధ్యక్షులు గంధమల్ల కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి కర్రే నరేష్, ఎస్సీ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు నల్ల మహేందర్, కురాకుల రవి,నాయకులు జార్జి,మేకల రమేష్ యువ నాయకులు అఖిల్ మాల, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం

# చేయూత పెన్షన్లన్ని తక్షణమే అమలు చేయాలి

### - ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి టైగర్ జంగయ్య మాదిగ




**తొలి సమయం వనపర్తి జిల్లా 25**
వనపర్తి జిల్లా– కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ 6000, మరియు వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు నేత, గీత,బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లను రూ.4000 పెంచాలని డిమాండ్ చేస్తూ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఆగస్టు 13 న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో పెన్షన్ దారుల మహాగర్జనను విజయవంతం చేయడం కోసం హైదరాబాదులో ఎల్బీ స్టేడియంలో జరిగే చేయూత పెన్షన్ దారుల మహా గర్జనకు తరలిరావాలని ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి నాయకులు అజ్జాపాగ లక్ష్మణ్ మాదిగ అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ విగ్రహ ప్రాంగణంలో ఎమ్మార్పీఎస్, విహెచ్ స్పేస్ మరియు చేయూత పెన్షన్ దారుల ఎమ్మార్పీఎస్ నాయకులు దండు శ్రీనివాసులు మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టైగర్ జంగయ్య మాదిగ మాట్లాడుతూ “ ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల కోసమే ఏర్పడిన అనేక సామాజిక సమస్యల మీద పోరాటం చేస్తూ అన్ని వర్గాల ప్రజల పక్షాన నిలబడిందని అన్నారు. అందులో భాగంగానే ఆరోగ్యశ్రీ పథకం,వికలాంగులు, వృద్దులు, వితంతువులు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని పోరాడి విజయం సాధించిందని అన్నారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు,తెల్లరేషన్ కార్డులకు రూ 6 కిలోల బియ్యం పెంపు, మహిళ అత్యాచారాల నిరోధానికి 36 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ అక్ట్ పునరుద్ధరణ మొదలగు వాటి మీద పోరాడి పాలకుల మెడలు వంచి సాధించడం జరిగిందని అన్నారు. అదే విధంగా నేడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ. 4000 నుండి రూ 6000 వరకు మరియు వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లు రూ 2000 నుండి 4000 పెంచాలని కండరాల క్షీణత కలిగిన వారికి రూ 15000 పెన్షన్లు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. పెన్షన్ దారులకు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి 19 నెలల గడిచినా నెరవేర్చకుండా ఘోరంగా మోసం చేయడం జరిగిందని అన్నారు. అన్ని రకాల చేయూత పెన్షన్ లను పెంచాలని డిమాండ్ తో జరుగుతున్న ఉద్యమంలో భాగంగా ఆగస్టు 13న హైదరాబాదులో జరిగే చేయూత పెన్షన్ దారుల వనపర్తి జిల్లా వ్యాప్తంగా . ప్రతి గ్రామం నుండి మండలాల నుండి చేయూత పెన్షన్ దారులు స్వచ్ఛందంగా కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమ్ము చెన్నకేశవులు మాదిగ, ాలింపు శ్రీను మాదిగ,సోంబాబు మాదిగ, గట్టు స్వామిమాదిగ, కృష్ణా మాదిగ,జానకి రాముడు మాదిగ,మొలకలపల్లి పరషరాముడు మాదిగ,కిషోర్ మాదిగ శివ మాదిగ, మొగులన్న మాదిగ ,వృద్దులు తదితరులు పాల్గొన్నారు

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

# నూతన రేషన్ కార్డుల పంపిణీ



**తొలి సమయం మరిపెడ బంగ్లా జూలై 25 2025:** ఈరోజు మరిపెడ బంగ్లా మండలంలో ,నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్ మరిపెడ మండల కేంద్రంలోని ఇండోర్ స్టేడియం లో నూతన ఆహార భద్రత రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్ర నాయక్ ముఖ్య అతిథిగా హాజరై, అర్హులైన లబ్దిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన మాట్లాడుతూ,"తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, పేదల పక్షాన నిలుస్తూ వారి జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం, అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది," అని తెలిపారు. అయితే గతంలో %దీ=వా% పార్టీ పాలనలో పేదల పట్ల తీవ్ర అన్యాయం జరిగిందని,10 సంవత్సరాలుగా ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ధ్వజమెత్తారు. "పేదలు ఎన్నిసార్లు మొర పెట్టినా ప్రభుత్వం స్పందించలేదు. కానీ ఇప్పుడున్న ప్రజాపాలనలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పేదల కష్టాలను గమనించి, వారికి సహాయం చేయడమే లక్ష్యంగా పనిచేస్తోంది,"

## కొనుగోలు చేసిన యూరియా, ఫర్టిలైజర్స్ విత్తనాలకు బిల్లులు ఇవ్వాలి

**జిల్లాలో మమ్మురంగా ఫర్టిలైజర్స్ షాపుల తనిఖీలు - యూరియా ఫర్టిలైజర్స్ అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు**

**స్టాక్ ఉండి విక్రయించకుంటే లైసెన్సుల రద్దు**



**తొలి సమయం, మహబూబాబాద్ జులై 25:** శుక్రవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా( 18 )మండలాలలో ఉన్నటువంటి ఫర్టిలైజర్స్, సీడ్స్, ఎరువుల దుకాణాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఇన్చార్జి వ్యవసాయ శాఖ అధికారి అజ్మీరా శ్రీనివాసరావు అన్నారు,ప్రభుత్వం సూచనల మేరకు జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల ప్రకారం ఈరోజు జిల్లాలోని అన్ని మండలాలలో ఉన్నటువంటి వ్యవసాయ ఫర్టిలైజర్స్ దుకాణాలలో వ్యవసాయ శాఖ అధికారులు, మండల విస్తరణ అధికారులు సంబంధిత సిబ్బంది అందరూ కలిసి ఎరువుల దుకాణాలను తనిఖీలు నిర్వహించారు,ఈ సందర్భంగా వారు దుకాణాలలోని స్టాకును నిల్వ ఉన్న ప్రస్తుత స్టాకు వివరాలు ఆన్లైన్ రిజిస్టర్ గోడౌన్ లు క్రాస్ చెక్ చేశారు, రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే సంబంధిత డీలర్లు పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, స్టాకు అందుబాటులో ఉన్న పంపిణీ అమ్మకాలు చేయ కుంటే వారి యొక్క లైసె న్సులను రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు,ప్రస్తుత సీజన్ అనుగుణంగా జిల్లాలో యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు ,ఫర్టిలైజర్స్ దుకాణాల నుండి కొనుగోలు చేసిన యూరియా ఫెర్టిలైజర్స్ కి విత్తనాలకి ప్రతి బస్తా కి తప్పనిసరిగా బిల్లులు రసీదులు రైతులకు ఇవ్వాలని వారు కోరారు, కల్తీ విత్తనాలు ఎరువులు, విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు,జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులకు నాణ్యమైన మంచి విత్తనాలు ఇవ్వాలని కలెక్టర్ కోరారు,జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో ఫర్టిలైజర్స్ షాపులలో తనిఖీలు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలు.

## విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి సంకల్ప్ ల్యాబ్ కలెక్టర్ సత్య శారద



**తొలి సమయం వరంగల్ జూలై 25**
విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రయోగాత్మక విద్య కీలకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. మామూనూర్‌లోని పీఎం జవహర్ నవోదయ విద్యాలయంలో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన 'సంకల్ప్ ల్యాబ్'ను ఆమె శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు రోబోటిక్స్, ఐఓటీ, బేసిక్ ఎలక్ట్రానిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, పునరుత్పాదక ఇంధన వ్యవస్థలు వంటి ఆధునిక అంశాలను ఈ ల్యాబ్ ద్వారా నేర్చుకోవచ్చని తెలిపారు. నైపుణ్యాల అభివృద్ధితో పాటు భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. కలెక్టర్‌కు విద్యాలయంలో ప్రిన్సిపాల్ పూర్ణిమ, విద్యార్థులు, ఎన్సీసీ, స్కౌట్, గైడ్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం 'ఏక్ పెడ్ మేర్ నామ్' కార్యక్రమంలో భాగంగా విద్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్, రామలింగయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్ఎస్ స్టేడియాన్ని పరిశీలించిన కలెక్టర్



**తొలి సమయం వరంగల్ జూలై 25** హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియాన్ని శుక్రవారం కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేడియాన్ని ఆమె కలియతిరిగారు. జేఎన్ఎస్ స్టేడియంలోని వసతి సౌకర్యాలను కలెక్టర్ డివైఎస్ఓ అశోక్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. మొదటగా అథ్లెటిక్ ట్రాక్ ను పరిశీలించారు. అనంతరం బాలబాలికల హాస్టల్ గదులను తనిఖీ చేశారు. అలాగే స్టేడియంలోని మేస్ హాస్టల్ ను, గ్యాలరీలను పరిశీలించారు. జేఎన్ఎస్ స్టేడియంలో క్రీడా వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే హనుమకొండ జేఎన్ఎస్ లో త్వరలో ఏర్పాటు చేసే తాత్కాలిక స్పోర్ట్స్ స్కూల్ సౌకర్యాలు ఏర్పాటుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా యువజన క్రీడా అధికారి గుగులోతు అశోక్ కుమార్, ఇంజనీరింగ్ అధికారులు, కోచ్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల్లో పోలీసుల పట్ల గౌరవం పెరగాలి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్



**తొలి సమయం వరంగల్ జూలై 25**
పోలీసులు నిజాయితీగా విధులు నిర్వర్తిస్తే ప్రజల్లో గౌరవం, విశ్వాసం పెరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలో ఎస్ఐలుగా పదోన్నతి పొందిన శివ కుమార్, వి. నర్సయ్య, వి. చంద్రమౌళి, ఆర్.ఎస్. శర్మ, సాంబయ్యలు శుక్రవారం కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్రాలను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్లకు వచ్చే బాధితులకు భరోసా కలిగించే విధంగా వ్యవహరించాలని, నిరుపేదలకు మద్దతుగా నిలవాలన్నారు. ప్రజాసేవే పోలీసుల నిజమైన బాధ్యతగా భావించాలన్నారు.

## వరంగల్ వర్ష ప్రభావం పై మిల్స్ కాలాని సీఐ బొల్లం రమేష్ సూచనలు



**తొలి సమయం వరంగల్ జూలై 25**
వరంగల్ నగరంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, మిల్స్ కాలాని పోలీస్ స్టేషన్ సమీపంలోని లోతట్టు ప్రాంతాలను సీఐ బొల్లం రమేష్ ముందస్తుగా సందర్శించారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండటంతో, కాలనీ వాసులకు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. సీఐ బొల్లం రమేష్ మాట్లాడుతూ, "వర్షాలు అధికంగా కురిసే పరిస్థితుల్లో, లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఎటువంటి సంక్షోభ పరిస్థితి ఎదురైతే మా వద్ద సంప్రదించవచ్చు. మేము వెంటనే సహాయ చర్యలు చేపడతాం" అని కాలనీ వాసులకు భరోసా ఇచ్చారు. అలాగే, నగర ప్రజలందరిని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రత్యేకంగా నీటి ప్రవాహం వల్ల ఎలాంటి ప్రమాదాలు జరిగినా తక్షణమే సంబంధిత అధికారులను సంప్రదించమని ఆయన సూచించారు.

## మీగడ పిచ్చయ్య భౌతిక కాయానికి నివాళులర్పించిన మల్లి బాబు యాదవ్



**తొలి సమయం, ఇల్లందు.జూలై, 25.**
గువ్వల గూడెం గ్రామానికి చెందిన మీగడ గోపి యాదవ్ తండ్రి ,మీగడ పిచ్చయ్య అనారోగ్యంతో మరణించారు. శుక్రవారం నాడు అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పిచ్చయ్య భౌతిక కాయానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, వారి అంత్యక్రియలలో పాల్గొన్నారు. బ్రతికి ఉన్నంతకాలం గౌరవంగా, జీవించిన పిచ్చయ్య మరణించడం వారి కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చిందని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, కన్నతండ్రిని కోల్పోయిన వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని మల్లి బాబు యాదవ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు బండారి ప్రభాకర్ యాదవ్‌తో పాటు యాదవులు ,బంధుమిత్రులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర న్యాయవాది పరిషత్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడి గా పాండురంగ విఠల్



**తొలి సమయం, ఇల్లందు.జూలై, 25.**
తెలంగాణ రాష్ట్ర న్యాయవాది పరిషత్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన సీనియర్ న్యాయవాది పాండురంగ విఠల్ కి ఇల్లందువాసి పర్యావరణవేత్త తెలంగాణ రాష్ట్ర ఉత్తమ పారా లీగల్ వాలంటీర్ గాయత్రి పరివార్ సతీష్ ఖండేల్వాల్ ఔషధ మొక్క బహుకరించి అభినందనములు తెలిపారు. ఈ సందర్భంలో సతీష్ ఖండేల్వాల్ మాట్లాడుతూ బీద బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం అందక నష్టపోతున్నారని వారిని ఆదుకోనుటకు ప్రతి గ్రామ గ్రామానికి న్యాయవాది పరిషత్ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవల కేంద్రాలను ఏర్పాటు చేసి న్యాయం అందించాలని సతీష్ ఖండేల్వాల్ వారిని కోరారు ఈ కార్యక్రమంలో కొత్తగూడెం న్యాయవాది పరిషత్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కిరణ్ ముధల్కర్ గాయత్రి పరివార్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో రాస్తారోకో ధర్నా

**పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లను విడుదల చేయాలి**



**తొలి సమయం తొర్రూరు జులై 25** తొర్రూరు మండల కేంద్రంలో ఏబీవీపి ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్ లు వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ తరపున ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేసినారు ఇట్టి కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేయాలని రాస్తారోకో ధర్నా నిర్వహించడం జరిగింది ఇటి కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ధర్నాను విజయవంతం చేయడం జరిగింది

## ఢిల్లీలో భాగేదారి న్యాయ సమ్మేళన్




**తొలి సమయం వరంగల్ జూలై 25**
న్యూఢిల్లీ దేశ రాజధాని ఢిల్లీలోని తల్కోటర స్టేడియంలో భాగేదారి న్యాయ సమ్మేళన్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జాతీయ నాయకులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ పాల్గొన్నారు. తెలంగాణ నుంచి పెద్ద ఎత్తున బీసీ ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు.

## గిరిజన దర్బార్‌లో అధికారులు
# ప్రత్యేక దృష్టి పెట్టాలి



**తొలిసమయం కొత్తగూడ జులై 25**
గిరిజన దర్బార్ లో గిరిజనులు అందజేసిన వినతులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఐటీడీఏ పీఓ చిత్రామిశ్రా అన్నారు. శుక్రవారం కొత్తగూడ మండల కేంద్రంలోని రైతు వేదికలో గిరిజన దర్బార్ నిర్వహించి గిరిజనుల నుంచి ఐటీడీఏ పీఓ చిత్రామిశ్రా వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా పి వో చిత్రామిశ్రా మాట్లాడుతూ...వినతులు తీసుకోవడమే కాదు పరిష్కారమే లక్ష్యం కావాలని ఎలాంటి సమస్య అయినా నా దృష్టికి తీసుకోరావాలని భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి.వైద్యాధికారులు సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.విద్యార్థుల వసతి గృహాల్లోఎలాంటి సమస్య లేకుండా చూడాలి మండలాల్లో ఉన్న కార్యాలయాలకు వచ్చే ప్రతి ఫిర్యాదును అత్యవసరంగా పరిగణలోకి తీసుకోవాలనీ అన్నారు.ఈ కార్యక్రమం లోతుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆగబోయిన రవి ఆర్ఓఎఫ్ఆర్ టైటిల్స్ కల్గి ఉన్న ముస్మి రైతులను సాగు చేసుకోనివ్వాలని, మండల విద్య శాఖ అధికారి మండల కేంద్రంలో ఉపాధ్యాయుల శిక్షణ, సమావేశాలకు ప్రత్యేకంగా మీటింగ్ హాల్ కావాలని ఇలావివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనుల దరఖాస్తులు పివో స్వయంగా గిరిజనులు నుండి తీసుకున్నారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఓ ఓ డి సురేష్ బాబు,డిప్యూటీ డి. ఎం. హెచ్. వో క్రాంతి కుమార్,జే. డి. ఎం కొండల్ రావు,ఏ టి డి ఓ భాస్కర్, ఏ ఈ మాలోత్ రవి, తహశీల్దార్ లు రాజు, బాలకిషన్,సి. డి. పి. వో గూడూరు నీలోఫర్ అజ్మి,విద్యుత్ శాఖ అధికారి సురేష్,అటవీ శాఖ సెక్షన్ అధికారి రాజేష్,ఏ ఈ ఓ కిషోర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌ది ఏ కులమో చెప్పు...

### మోదీని కన్వర్టెడ్ బీసీ అంటావా?..

### సీఎం రేవంత్‌పై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం

**న్యూఢిల్లీ, జూలై 25:** ప్రధాని మోదీని కన్వర్టెడ్ బీసీ అంటున్న సీఎం రేవంత్‌రెడ్డి.. మొదట వారి నాయకుడు (రాహుల్ గాంధీ) ఏ సామాజికవర్గమో, ఏ కులమో చెప్పాలని కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లపై ఇచ్చిన ప్రజెంటేషన్‌లో ప్రధాని మోదీని కన్వర్టెడ్ బీసీ అన్నారని.. సీఎం స్థానంలో ఉన్న వ్యక్తి మిడిమిడి జ్ఞానంతో అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారని విమర్శించారు. శుక్రవారం ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. “1994లో గుజరాత్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మండల్ కమిషన్ నివేదిక ప్రకారం.. మోదీ కులాన్ని బీసీ జాబితాలో చేర్చింది. అప్పుడు మోదీ ఎమ్మెల్యేగా కూడా లేరు. అప్పట్లో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ కులాన్ని జాతీయ స్థాయిలో ఓబీసీ జాబితాలో చేర్చింది. అదే సమయంలో విశ్వబ్రాహ్మణులతో పాటు మరికొన్ని కులాలను కూడా బీసీల్లో చేర్చారు. ఆ తర్వాత కూడా చాలా కులాలను ఎస్సీ, ఎస్టీల జాబితాలో చేర్చారు. మరి వారందరినీ కూడా కన్వర్టెడ్ కులాలకు చెందిన వారని చెబుతారా?” అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. పెంచిన బీసీ రిజర్వేషన్లతో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలని బీజేపీ కోరుకుంటోందని.. అయితే ఆ 42శాతం రిజర్వేషన్లు అక్బరుద్దీన్, అసదుద్దీన్, అజారుద్దీన్, షబ్బీర్ అలీ వంటి ముస్లిం వర్గానికి కాకుండా పూర్తిగా బీసీలకే అందేలా ఉండాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనలో 56 శాతం బీసీలు ఉన్నట్టు తేలిందంటూ.. అందులోనే 10 శాతం ముస్లింలను చూపించిందన్నారు. 10శాతం ఈబీసీ రిజర్వేషన్లలో ముస్లింలు లబ్ధి పొందే అవకాశం ఉందని, మళ్లీ బీసీల కింద చూపి మరో 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రేవంత్‌రెడ్డి, రాహుల్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఇలా తెచ్చే బీసీ రిజర్వేషన్లతో అసదుద్దీన్ పార్టీ, షబ్బీర్ అలీ, అజారుద్దీన్ వంటి కాంగ్రెస్ నేతలకు లబ్ధి చేకూర్చడమే తప్ప.. బీసీలకు ఒనగూరే ప్రయోజనమేమీ లేదన్నారు. తాము కాంగ్రెసలా తూతూమంత్రపు సర్వేలు చేయబోమని... రాజ్యాంగ బద్ధంగా కులగణన చేసి, బీసీలకు న్యాయం చేస్తామని కిషన్‌రెడ్డి చెప్పారు.

**పార్టీ నిర్ణయిస్తే సమర్థిస్తాం..**
బండారు దత్తాత్రేయను ఉపరాష్ట్రపతి చేయాలన్న సీఎం రేవంత్ వ్యాఖ్యలను మీడియా ప్రస్తావించగా.. కిషన్‌రెడ్డి స్పందిస్తూ.. “వేరే వారికి నీతులు చెప్పే ముందు రేవంత్‌రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేసి, బీసీని ముఖ్యమంత్రిని చేయాలి. దత్తాత్రేయ ఉపరాష్ట్రపతి అభ్యర్థిత్వంపై మా పార్టీ నిర్ణయం తీసుకుంటే తప్పకుండా సమర్థిస్తాం” అని చెప్పారు. తెలంగాణలో ఫోన్‌ట్యాపింగ్‌పై ఇప్పటివరకూ చర్యలేమీ లేవని, కాంగ్రెస్ అధిష్ఠానానికి, బీఆర్ఎసకు మధ్య అవగాహన కుదిరిందని ఆరోపించారు. కులగణన ద్వారా బీసీల జనాభా లెక్క తేలినప్పుడు ఆ ప్రాతిపాదికన రాష్ట్ర మంత్రివర్గంలో ఎందుకు మంత్రి పదవులు ఇవ్వట్లేదని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రశ్నించారు.

# మత్తు పదార్థాల నివారణకు చర్యలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**తొలి సమయం వరంగల్ జూలై 25**
జిల్లాలో మత్తు పదార్థాల వినియోగాన్ని నిరోధించేందుకు అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి సమక్షంలో జిల్లా స్థాయి నార్కోటిక్ సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, “నషాముక్త భారత్” కార్యక్రమం కింద మత్తు పదార్థాల నివారణకు బలమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో అవగాహన పెంచేందుకు పోలీసు, విద్యా, మహిళా–శిశు సంక్షేమ శాఖల మధ్య సమన్వయం అవసరమన్నారు. యువతలో చైతన్యం తీసుకొచ్చేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు.జిల్లాలో డీ–అడిక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించిన ఆమె, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్‌లో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులపై గంజాయి వినియోగం విషయంలో నిఘా పెంచాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జెడ్పి సీఈవో రామిరెడ్డి, డిఇఓ జ్ఞానేశ్వర్, డిడబ్ల్యు ఓ రాజమణి, డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, నార్కోటిక్, పోలీసు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు నిధులిచ్చినందుకు
# సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు మంత్రి కొండా సురేఖ



**తొలి సమయం వరంగల్ జూలై 25**
మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ నిధులను విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం, వరంగల్ ప్రాంత అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క రూ.205 కోట్ల నిధులు విడుదల చేయడంపై కృతజ్ఞతలు తెలియజేశారు. విమానాశ్రయం నిర్మాణానికి భూములిస్తున్న రైతులకు ఎకరానికి రూ.1.20 కోట్లు చెల్లించనున్నట్టు తెలిపారు. అలాగే ఇళ్లకు, ప్లాట్లకు కూడా న్యాయమైన పరిహారం ఇవ్వాలని ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు తెలిపారు.గత నెల రోజులుగా భూసేకరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతుండగా, ఈ పనిలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేమ నరేందర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు సమష్టిగా కృషి చేస్తున్నారని వివరించారు.కేరళలోని కొచ్చిన్ అంతర్జాతీయ విమానాశ్రయం మాదిరిగా మామునూరును అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో సుమారు 1,000 ఎకరాల్లో ఈ ప్రాజెక్టు చేపడుతున్నట్టు తెలిపారు. విమానాశ్రయం పూర్తి అయితే, వరంగల్‌తోపాటు సిద్దిపేట, ఇతర జిల్లాలకు కలిసొచ్చే అభివృద్ధి, పారిశ్రామిక విస్తరణ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశా భావం వ్యక్తం చేశారు. పర్యాటక రంగం కూడా విస్తరిస్తుందని అన్నారు.ఇది వరంగల్ ప్రాంత భవిష్యత్తును మార్చే ప్రాజెక్టు అవుతుందంటూ మంత్రి కొండా సురేఖ విశ్వాసం వ్యక్తం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎల్.డి సత్తా చాటుదాం

**విలువలు గల రాజకీయాల కోసం యువతకు ప్రాధాన్యత**

**ప్రజల్లో చైతన్యం కోసం పాదయాత్ర చేపడుతాం**

**విలేకరుల సమావేశంలో టిఆర్ఎల్.డి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్**



**తొలిసమయం, కొత్తగూడెం : జులై 2**
తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడటంలో యువత ముందుండాలని అన్ని వర్గాల ప్రజలకు సముచితమైన న్యాయం కల్పించాలనే ఆలోచనతో యువతను ప్రోత్సహిస్తూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ సత్తా చాటేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని అందుకుగాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా త్వరలో పాదయాత్ర చేపడతామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ అన్నారు. శుక్రవారం భద్రాద్రి జిల్లా కేంద్రంలోని ఉర్దూ ఘర్ లో ఏర్పాటు చేసిన ఆ పార్టీ జిల్లా స్థాయి విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో రెండు ప్రధాన పార్టీలు అధికారంలో ఉండి అభివృద్ధిని ఆగమాగం చేశారని యువతకు ఉద్యోగాలు కల్పించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. యువతకు ప్రాధాన్యత కల్పిస్తూ జరగబోయే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో టిఆర్ఎల్.డి పోటీ చేస్తుందని తెలిపారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా యువత ప్రముఖ పాత్ర పోషించాలని అందుకుగాను ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చేందుకు పాదయాత్ర ప్రజల్లోకి వెళ్లి క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకొని వాటిపై రాజీలేని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. త్వరలో టిఆర్ఎల్.డి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జాబు మేళాలను నిర్వహించి అర్హత గల నిరుద్యోగులను ఉద్యోగాలు ఇప్పించేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. యువత రాజకీయాల్లోకి ఎదిగేందుకు ప్రత్యేక శిక్షణను కూడా ఇస్తున్నామని అన్నారు. జరగబోయే ఎన్నికల్లో టి ఆర్ ఎల్ డి విజయం కోసం శక్తి వంచన లేకుండా యువత శ్రమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కట్ట సతీష్, బీసీ సంఘం జిల్లా నాయకులు అంకినీడు ప్రసాద్, టిఆర్ఎల్.డి జిల్లా బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మూడో రోజుకు గల్లంతు అయిన శవం లభ్యం

**కంటికి కులుకు లేకుండా శవం కోసం పోలీసులు, రెవెన్యూ,**

**పంచాయతీ అధికారులు, గ్రామ యువకులు గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ గాలింపు**


**పొదలో చిక్కిన శవం నీటి ప్రవాహం తగ్గక లభ్యం**

**ఊపిరి పీల్చుకున్న అధికారులు**

**వాగుల్లో చేపల వేటకు వెళ్ళొద్దని అధికారుల హెచ్చరికలు**



**తొలిసమయం కొత్తగూడ జులై 25**
మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలానికి చెందిన నరేష్ అనే యువకుడు రెండు రోజుల క్రితం వాగులో చేపల వేటకు వెళ్లి గల్లంతైన ఘటన అందరినీ కలిచివేసింది. కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు, స్థానికుల ఆక్రందనలు%ౌ% అధికారులు రెండు రోజులుగా గాలింపు చర్యలు కొనసాగించారు. అయితేశుక్రవారం గల్లంతైన ప్రదేశానికి కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉన్న పంట పొలాల్లోఆగబోయిన నరేష్ మృతదేహం 48 గంటల తరువాత కనిపించడం హృదయవిదారకంగా మారింది. వరద ప్రవాహంలో కొట్టుకుపోయిన అతని శవాన్ని పొలాల దాకా తీసుకొచ్చిన ప్రకృతి బలానికి అందరూ నిశ్శబ్దంగా నిలిచిపోయారు.మృతదేహంచూసిన కుటుంబ సభ్యులు, బంధువులు ,గ్రామస్తులు విలపించగా,గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా మండల అధికారులు తహశీల్దార్ రాజు, ఎస్సై రవి కుమార్, ఎంపీడీఓ రోజారాణి మండల ప్రజలకు వాగులు పొంగిపొర్లుతున్నప్పుడు వర్షాకాలం నేపథ్యంలో వాగుల్లో చేపల వేటకు వెళ్ళొద్దని, ప్రాణాలకు ముప్పు ఏర్పడే అవకాశాలున్నాయని అధికారులు హెచ్చరించారు.



**సేవలకు అభినందనలు...!**
గల్లంతైన యువకుడు నరేష్ కోసం 48 గంటల పాటు నిరంతరంగా తీవ్రమైన వర్షాలు, వరద ప్రవాహం మధ్య కూడా ఆపకుండా గాలింపు కొనసాగించిన ఎస్ఐ రవికుమార్,తహశీల్దార్ రాజు, ఎంపీడీఓ రోజారాణి సహా గ్రామ యువకులు మాజీ సర్పంచ్ అన్ని శాఖల అధికారుల సేవలను ఈ విషాద సమయంలో అధికార యంత్రాంగం స్పందించిన తీరును గ్రామస్థులు గుర్తించి, అధికారులకు ప్రశంసిస్తూ స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101